# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి

- 1550 మంది మహిళా సమైఖ్య సభ్యులకు 102 కోట్ల రూపాయలు చెక్కును అందజేత -ఇందిరా మహిళా శక్తి పథకంలో 12 రకాల ఉపాధి అవకాశాలు
- శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు
- రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ( వివరాలు 2లో )



ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 07 జనవరి 2025 , పేజీలు 08

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించడం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం గోయగామ్ పంచాయితీ గోండు కూడా గ్రామానికి చెందిన మడావి రామ్ షావ్ తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కు చెందిన అన్నం సత్తమ్మ ప్రజా పాలన దరఖాస్తులు తన ఆధార్ కార్డు నెంబరు తప్పుగా వచ్చినందున సరిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన కడారి శివయ్య తన తండ్రి పేరిట మండలంలోని గంభీరావుపేట, దొండ్ల, ఏదులపహాడ్ గ్రామ శివారులలో గల భూమిని తన సహోదరుల పేరిట సమానంగా పట్ట చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ( మిగితా...2లో )


# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు,హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం పొట్యాల గ్రామానికి చెందిన తిరుమలేష్,అర్క నారాయణలు పొట్యాల్, కొంపల్లి గ్రామాలలో దాదాపు 300 జనాభా



ఉందని, ప్రజల సౌకర్యార్థం పొట్యాల నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం పెద్దపేట గ్రామానికి చెందిన అరికిల్ల విజయ తాను కూలీ పని చేసుకుంటూ తడకల ఇంటిలో నివసిస్తున్నామని, తమకు ఒక ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన జాడి (వడాల) పెంటయ్య తనకు గల వ్యవసాయ భూమి నల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కాసిపేట మండల కేంద్రానికి చెందిన బన్న రోషిత్కుమార్ సరైన సమాచారం లేకపోవడంతో సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో తన వివరాలు ఇవ్వలేకపోయానని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.


మిగితా2లో

# ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం,పింఛన్లు,ధరణి,భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ,ఇప్పటివరకు జిల్లాలో 91.62 శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా మండల స్థాయి అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కెజిబివి లను సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు తానికిచేస్తూ నివేదికలను అందజేయాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





సామాన్య మహిళలను

# కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

మంచిర్యాల జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు, 6గ్యారంటీలను కళాజాతల ద్వారా ప్రజలలోకి తీసుకువెళుతున్నామని, తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన గురుండ్ల చంద్రుమెర గొర్లపల్లి గ్రామశివారులో గల తన భూమి ఆర్&ఆర్ కొత్త కాలనీలో పోయినట్లుగా చూపుతుందని, తన భూమిలో ఎలాంటి భూసేకరణ జరుగలేదని, ఈ విషయమై విచారించి తనకు పట్టా పాస్ పుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని



కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామానికి చెందిన కుశ్నపెల్లి వనిత తాను ఇంటర్, టి.టి.సి. పూర్తి చేస్తానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ది నేషనల్ అంబేద్కర్ సేన సంస్థ ప్రతినిధులు తమ దరఖాస్తులో మందమర్రిలో వైద్య కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. నస్పూర్ మండలం ఆర్ఆర్ కాలనీ-సింగాపూర్కు చెందిన అట్కపురం రాయమల్లు తనకు గ్రామంలో ఉన్న భూములు సింగరేణి సంస్థ ఓపెన్కాస్టులో కోల్పోయామని, తన కుమారుడికి సింగరేణిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 29 దరఖాస్తులు అందాయని,ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

మహారాష్ట్ర- గడ్చిరోలి జిల్లా చామోర్మి తాలూకా టాకిరి గ్రామానికి చెందిన చింతం శ్రీదేవి వాంకిడి గ్రామ శివారులో గల



పట్టాను రద్దు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని నేగాంబస్తీకి చెందిన జడల శారద తన భర్త పుట్టుకతో శారీరక దివ్యాంగుడు అయినందున తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం సదాశివపేటకు చెందిన హరిదాస్ తనకు స్వయం ఉపాధి పొందుటకు బ్యాంకు రుణం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం కర్జవెల్లి గ్రామానికి రౌతు జనాభాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్ కు చెందిన మీరా రాణి మండల్ తన సహోదరులు తనకు తెలియకుండా తన పేరిట గల పట్టాను వారి పేరిట చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి పట్టాను రద్దు పరచి తన పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం తుమరిగూడకు చెందిన సిర్పం సుందర భాయ్ తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి





## - రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ఆదిలాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి ఎంపీ జి.నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి పలువురు అధికారులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు.దస్నాపూర్ ప్రాంతంలో 10.53 కోట్ల రూపాయలతో చేపట్టే బీటి రోడ్లు, సీసీ డ్రైన్‌ల నిర్మాణం చేయనుండగా, మావల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ నిర్మాణం కోసం ఐదు లక్షలు, ప్రతి మండలంలో ఒక మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అంచనా వ్యయం ఒక కోటి రూపాయలతో చేపట్టే పనులకు, ఆమె భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం దుబ్బగూడ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సైతం ఆమె ప్రారంభించి సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అంతకుముందు డీఆర్డీఏ వారి సౌజన్యంతో రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు కావలసిన నాణ్యమైన రుచికరమైన భోజనాలను అందుబాటులో ఉంచాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని సిబ్బందికి సూచించారు.టీటీడీసీలో ఏర్పాటు చేసిన మహిళ సమైఖ్య సమావేశంలో మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అందుకు మహిళా సమైఖ్య సభ్యులు మంచిగా పనిచేసి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా బాధ్యతగా పనిచేయాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లాను ముందు వరసలో ఉంచాలని అన్నారు.ఈ సందర్భంగా1550 మంది మహిళా సమైఖ్య సభ్యులకు 102 కోట్ల రూపాయలు చెక్కును అందజేశారు.ఈ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని అన్నారు.ఈ క్రమంలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.ఆకాశమే హద్దుగా అవకాశాలను సద్వినియోగం చేసుకొని అంతరిక్షంలోకి వెళ్ళిన మహిళలు కూడా ఉన్నారని గుర్తుచేశారు.మహిళలను ఎందుకు కోటీశ్వరులుగా చేయకూడదు అన్న మంచి ఆలోచన ముఖ్యమంత్రికి రావడం ఆ లక్ష్యంతో ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 12 రకాల ఉపాధి అవకాశాలు ఉన్నాయని మహిళలు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకొనీ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .



### సామాన్య మహిళలను

# కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్దిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి





## - జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని కుటోద గ్రామంలోని భీమయ్యక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద రూ:2.5 లక్షలతో ఏర్పాటుచేసిన నీటి సరఫరా విద్యుత్ మోటార్‌ను ప్రారంభించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీ ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యపై దృష్టి సారించాలని యువకులకు సూచించారు. క్రీడలతో మానసిక ప్రశాంతత పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చని తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు సిడం శంకర్, తిరుపతి, జంగు, పావుగ, భీము, రాము, సోము, జైతు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసి కుటుంబాలకు

# పోలీసుల అండ

**- వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం**

**ఆదివాసీల పిల్లలు ఉన్నత విద్య అభ్యసించాలి**

**- బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్**



**బెల్లంపల్లి,జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జోన్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత తిరుమలాపూర్ రొట్టపల్లి గ్రామంలో దేవాపూర్ పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, పంపిణీ మరియు వారితో సంపక్తి భోజనం చేసిన అనంతరం, పోలీస్ మీకోసం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, అదేవిధంగా ఆదివాసి గిరిజనుల పిల్లలు కూడా ఉన్నత విద్యనభ్యసించాలి అన్నారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని, పోలీసులను సంప్రదించాలని సూచించారు.



ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని, గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలీసులకు తెలియచేయాలని అభివృద్ధివైపు అదివాసులు దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, ఒరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

బాల కార్మికుల నిర్మూలన, బాలల సంక్షేమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 11వ విడత కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పోలీస్, రెవెన్యూ, కార్మిక, విద్య, వైద్య శాఖల అధికారులు, మహిళ-శిశు సంక్షేమ శాఖ అధికారులు, బాలల పరిరక్షణ అధికారులు, బాలల సంక్షేమ కమిటీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆపరేషన్ స్మైల్ 11వ విడత కార్యక్రమాన్ని నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 11వ విడత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాల లోపు వయసు గల బాల బాలికలు ఎట్టి పరిస్థితులలో బాల కార్మికులుగా ఉండకూడదని, ఇటుకల




తయారీ పరిశ్రమ, ఇతర పరిశ్రమలు, హెూటళ్ళు, వ్యవసాయ రంగం, ఇతర ఏ రంగంలో అయినా బాల కార్మికులను నియమించుకుంటే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ఇటుకలు, మట్టి పైపుల తయారీ పరిశ్రమలు, జిన్నింగ్ మిల్లులలో పని చేసేందుకు కుటుంబంతో వలస వస్తున్నందున, వీరిలోని చిన్నపిల్లల చదువు కోసం అంగన్వాడీ కేంద్రాలు, సమీప పాఠశాలలకు విద్యార్థులను పంపించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ పనులకు పంపించే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బడి మానివేసిన, బడి వయసు గల పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసించే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించాలని, చాలా కాలం నుండి గైర్హాజరు అయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులు పనులలో ఉంటే చైల్డ్ కేర్ నెంబర్ 1098 లో సమాచారం అందించి బాల కార్మిక వ్యవస్థ నియంత్రణలో సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్, బాలల సంరక్షణ అధికారి మహేష్, బాలల సంక్షేమ కమిటీ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇన్చార్జి మంత్రి సీతక్కకు

## స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్ ప్రతినిధి జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా పార్లమెంటరీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి





జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించారు. అనంతరం పద్మనాయక గార్డెన్ లో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు.

### తలమడుగు వ్యవసాయ

## సొసైటీలో దొంగతనం

**తలమడుగు జనవరి 6 సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో గుర్తు తెలియని దుండగులు చొరబడ్డారు. చొరబడి రూ. 42800 ను దొంగలించారు. ఎప్పటి లాగానే సోమవారం ఉదయం ఆఫీస్ ఓపెన్ చెయ్యడానికి వచ్చిన అటెండర్ ఆఫీస్ రూమ్ గల తాళన్ని పగలగొట్టి ఉండడం చూసి ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న సీఈఓ మోతె శ్రీనివాస్ జిల్లా ఉన్నతధికారులకి చైర్మన్ మరియు పోలీస్ క్లూస్ టీం కీ విషయం తెలుపడం తో హుటా హుటిన అందరు వచ్చి చోరీ కీ గురైన ఆఫీస్ ను చుట్టూ పక్కల గాల ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. నిందుతులను తొందరగా పట్టుకోవాలని పై అధికారులను ఆఫీస్ సిబ్బంది కోరడం జరిగింది.


### అంకిత భావంతో పనిచేసినప్పుడే

## నిర్దేశిత లక్ష్యాలను చేరుకోగలం

**- డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి**

**మందమర్రి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) జి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మందమర్రి ఏరియా జీఎం జి దేవేందర్ తో కలిసి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) జి వెంకటేశ్వర్ రెడ్డి ఏరియాలోని కేకే ఓసీపీ సందర్శించి పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించి, రవాణాకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, కేకే ఓసి గని మేనేజర్ రామరాజు, రక్షణ అధికారి కుష్వా తదితరులు పాల్గొన్నారు.



### ఏఐటియూసిని విమర్శించే నైతిక హక్కు

# ఏ సంఘానికి లేదు

**- ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ: ఎండి అక్బర్ ఆలీ,వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య**




**రామకృష్ణాపూర్, డిసెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా ఆర్కేపీ సిహెచ్పీలో ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి హరీ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన ద్వార సమావేశంలో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ, వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ.. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలిచిన ఏఐటియుసి యూనియన్ విమర్శించి ఏదో సాధించామని గొప్పలు పోయే నాయకులు కనీసం యూనియన్ ఎలక్షన్స్ లలో 500 ఓట్లు కూడా రా బట్ట లేక పోయారు ముందు మీ యూనియన్ బలోపేతానికి మీరు కృషి చేయండి కార్మిక లోకాన్ని అయోమయాన్ని గురి చేస్తూ ఎటు కాని స్టేట్మెంట్లు ఇస్తూ ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని హితవు పలికారు ముందు వారు వారి పనిని వారు సరిగా చేయాలి. సరిగా పని చేయడం మానుకొని ఒకరి మీద ఆధారపడి బతికే మీరు గుర్తింపు సంఘాన్ని విమర్శించే అర్హత లేదని గతంలో సదరు హెచ్ఎంఎస్ నాయకుడు ఫిట్ సెక్రటరీగా పని చేసినప్పుడు కార్మికులను ఎన్నో రకాలుగా వేధించారని పుట్టినరోజు పేర్లు చెప్పి వాళ్ళ దగ్గర మందు బాటిల్లో తీసుకొని వసూళ్లకు పాల్పడ్డ ఘటనలు ఎన్నో ఉన్నాయి ఈ ఫిట్ సెక్రటరీ మాకు వద్దు బాబోయ్ అంటూ కార్మికులు అందరూ యూనియన్ పెద్దలకు చెప్పకోగా అతడిని టీబీజీకేస్ యూనియన్ ఫిట్ సెక్రటరీగా తొలగించారు సింగరేణి పరిరక్షణ సమితి వాళ్లు పోస్టర్లు వేసిన కూడా మారని గుణం వాళ్ళది ఏ ఎండకు ఆ గొడుగు పట్టే తీరుగా యూనియన్లు మారుస్తూ పదవులకోసం పకులాడి చౌకబారిన మాటలు మాట్లాడుతూ ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే నాయకులూ కూడా ఈరోజు కార్మికులకు ఏదో చేస్తున్నట్టు ఏదో సేవ చేస్తున్నట్టు మాట్లాడి చెప్పినంత మాత్రాన కార్మికులు ఆ నాయకున్ని ఏ రోజు కూడా నమ్మరు కార్మికులందరూ కూడా తగిన బుద్ధి చెప్పే రోజు కూడా వస్తది అని హితవు పలికారు కార్మిక చట్టాల ప్రకారం ఒక యూనియన్ ని నడుపుకోవడానికి కార్మికుల దగ్గర నుంచి కార్మికుల అనుమతితో చందారూపేనా వసూలు చేసుకుని కార్మికుల కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తాయి యూనియన్ అది కూడా తెలియని వ్యక్తులు ఇలా మాట్లాడ్డం వారి అవివేకం ప్రతి ప్రతి సంవత్సరం దీపావళి బోనస్ కి ఒకేసారి 500/- రూపాయలు కార్మికుల ఇష్టంతో చందరుపైన రాసినవే తప్ప ఒక్క పైసా కూడా వేరే ఏం కట్ కలేదని వారు కార్మికులకు వివరించారు ఇలాంటి చౌకబారు విమర్శలు చేసే కార్మికుల నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని వారి మాటలు నమ్మవద్దని వాళ్ళు పూట గడవడం కోసం ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడతారని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కమిటీ మెంబర్లు కృష్ణస్వామి శ్రీధర్ రావు సీతారామారావు దూత భాస్కర్ జంగం శ్రీనివాస్ కోటేశ్వరరావు శ్రీనివాస్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘ గ్రామ కమిటీ ఎన్నిక

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని శాంతాపూర్ గ్రామంలో నూతన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను మండల అంబేద్కర్ యువజన సంఘ ఉపాధ్యక్షులు కలాల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా అవునూరి హరీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కలాల వరప్రసాద్ ,ఉపాధ్యక్షులుగా అవునూరి వినయ్ కుమార్, అధికార ప్రతినిధిగా నవీన్ కుమార్, సంఘ సభ్యులుగా ప్రశాంత్, ప్రమోద్ కుమార్ ,నగేష్, మధుకర్ అజయ్, వినయ్, భానుచందర్, తదితరులను సంఘ సభ్యులుగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు అవునూరి హరీష్ మాట్లాడుతూ.. గ్రామంలో సంఘ బలోపితానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. అంబేద్కర్ సంఘం తరుపున గ్రామంలోని నిరుపేదల అభివృద్ధికై పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

**- సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్:**

మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండలం ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు




పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక సంవత్సరం గడిచినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ప్రతి కార్మికురాలికి పెన్షన్,పిఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత,తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించొద్దు. హెల్త్ కార్డులు, యూనిఫామ్‌లు, ఐడి కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం భోజనం యూనియన్ మండల అధ్యక్షురాలు ఎండి రబియా మాట్లాడుతూ ప్రభుత్వం మాకు ప్రతినెల వేతనాలు, బిల్లులు చెల్లించే విధంగా చూడాలని, మెనూ చార్జీలు 1 నుండి 5వ తరగతి వరకు 10రూపాయలు, 6 నుండి 10వ తరగతి వరకు 20 రూపాయలు పెంచాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ, లక్ష్మీ, మల్లవ్వ, అమృతమ్మ, ఆదిలక్ష్మి,లలిత,మల్లవ్వ,భూ లక్ష్మి,శంకరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- తెలంగాణ రైతాంగాన్నికి రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది**

**- మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రైతాంగాన్నికి రుణమాఫీ చేయకుండా అబద్ధాలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతూ మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఎద్దేవా చేశారు. సోమవారం మున్సిపాలిటీలోని ఊత్కూర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట వేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతులకు రుణమాఫీ అందించి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో నెరవేరని హామీలిచ్చి తెలంగాణ ప్రజలను నిండా మోసం చేస్తున్నారు, వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో తెలంగాణ రైతుల, ప్రజల తరఫున పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పన లింగయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఎండి చాంద్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

**సోన్, జనవరి 6 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండల కేంద్రంలోని వరి పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ పరిశీలించడం జరిగినది. వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు గుడ్ల సముదాయాన్ని గమనించడం జరిగినది. యాసంగిలో మొదటి నెల రోజుల్లో మోగి పొరుగు ఉధృతిని అరికట్టడం చాలా ముఖ్యం కావున రైతులు మోగిపురుగు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కాండం తొలుచు పురుగు నివారణకు మొదట 30 రోజుల్లోపు క్లోరంట్రానిలిప్రోల్ గుళికలు లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ గుళికలు చల్లుకోవాలని అన్నారు. మోగి పరుగు గుడ్ల నివారణకు వేప నూనె పిచికారి చేసుకోవాలని,వరి పంటలో నారుమడులలో సల్ఫైడ్ దుష్ప్రభావాన్ని పరిశీలించి అలాంటి పొలాల్లో నీటిని పూర్తిగా తీసివేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, పోశెట్టి తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ సంఘ పట్టణ కమిటీ రద్దును ఖండిస్తున్నాం

**- అంబేద్కర్ సంఘ పట్టణ కమిటీ అధ్యక్షుడు తొగరి రాజు**

**లక్షెట్టిపేట, సూర్య న్యూస్ :**

అంబేద్కర్ సంఘ పట్టణ కమిటీ రద్దును ఖండిస్తున్నాం అని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు సోమవారం పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే కమిటీని రద్దు చేస్తారా అంటూ మండిపడ్డారు. పట్టణంలో ఉత్కూర్ చౌరస్తాకు అంబేద్కర్ చౌక్ గా నామకరణం చేయాలని, ఎండలో నిల్చున్న ప్రయాణికులకు బస్ షెల్టర్ లు నిర్మించాలని, రోజు రోజు పెరుగుతున్న వాహనాల వల్ల ట్రాఫిక్ ఎక్కువైయిందని, రోడ్డు వెడెల్పు చేయాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించామని తెలిపారు. గత మూడేళ్ళ నుండి భవనం అలాగే ఉందని, మీకేమైన చిత్తశుద్ధి ఉంటే ఆ పనులు పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ సంఘం పట్టణ కమిటీ ఎప్పటి లాగే ప్రజల తరుపున పోరాడుతూ కొనసాగుతుందని ధీమా వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, పెండెం రాజశేఖర్, కండె మొగిలి, మగ్గిడి సాయి, అలుగునూరి నరేష్, బత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి

### - ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు మొయ్య రాంబాబు



**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం యువజన సంఘం అధ్యక్షులు పట్టణ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వేర్వేరుగా వినతి పత్రం అందజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయిస్తూ ఇటీవల అధికారులు విడుదల చేసిన జాబితాలో అవకతవకలు జరిగాయని, అసలైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులకు జాబితాలో చోటు దక్కిందని, వార్డుల వారీగా విచారణ చేపట్టి నిజమైన అర్హులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని నిరుపేద ఆటో డ్రైవర్లను గుర్తించి వార్డుకు 10 మంది ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కనకం రవీందర్, కొప్పుల రమేష్, మామిడి క్రాంతి కుమార్, శంకర్, పాత వీరస్వామి, మిట్టపల్లి బాపు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 12న మహిళలకు ముగ్గుల పోటీలు

**సోన్, జనవరి 6 సూర్యా మేజర్ న్యూస్:**

సంక్రాంతి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని, మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు యువతులకు ఇందిరమ్మ ముగ్గుల పోటీలను ఈ నెల 12వ తేదీ ఆదివారము రోజున నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అంబేకర్ ప్రసాద్ తెలిపారు. ఈ నెల 12న ఆదివారం మండల కేంద్రమైన సోన్ లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 11 గం టల నుంచి ముగ్గుల పోటీల నిర్వాహణ జరుగనుందని, అందమైన ముగ్గుల వేసి, పోటీల్లో మొదటి విజేతకు రూ.3.000, రెండవ బహుమతిగా రూ.2,000, మూడో బహుమతిగా రూ.1,000 నగదు అందించబడునని, ఇవే కాకుండా మరో 10 మందికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడుతాయని, నిర్వాహకులు అంబేద్కర్ ప్రసాద్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో సోన్ మండల పరిధిలోని మహిళలు, యువతులు మాత్రమే పాల్గొనాలి. ముగ్గు, రంగులు ఏవరికి వారే తెచ్చుకోవాలని,పూర్తి వివరాలు కోసం అంబేకర్ ప్రసాద్ సెల్ నెంబరు 9133976555 ను సంప్రదించాలని తెలిపారు.

## అల్ఫోర్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**నిర్మల్ జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ఆదర్శ్ నగర్ లో గల అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా సంప్రదాయాల పరిరక్షణ భావితరాలకు



అందించవచ్చని సూచించారు. సంక్రాంతి పండుగ పల్లెల్లో చాలా గొప్పగా సంస్కృతి సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని వైభవోపేతంగా ఆకాశమే హద్దు అన్నట్టుగా సోదర భావంతో ప్రేమ ఆప్యాయతలతో చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని చెప్పారు. పాఠశాల ప్రాంగణం పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, పచ్చని పైర్లు,హరిదాసులు,గంగిరెద్దుల కోలాహలం, విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, ఏకపాత్రాభినయనాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవాదిలో మినీ ట్యాంక్ బండ్.బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని 05వ వార్డు అమరవాది వాగు వద్ద మినీ ట్యాంక్ బండ్.మెట్లు నిర్మించి బతుకమ్మ ఘాటు ఏర్పాటు



చేయాలనీ మున్సిపల్ కమినర్ గద్దె రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళకి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందచేసిన 05వ వార్డు కౌన్సిలర్ జిలకర మహేష్.

## సమాజ సేవకులకు పూలే జాతీయ ఐకాన్ అవార్డులు

### - అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ కో- ఆర్డినేటర్ రవీందర్

**మందమర్రి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

సమాజంలో విశేష సేవలందించిన ప్రతిభావంతులను సత్కరించేందుకు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్



ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి, జ్యోతిరావు బాపూలే జాతీయ ఐకాన్ అవార్డులు ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజేషన్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ మట్టె రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 194 వ జయంతి, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని సామాజిక సేవ చేసే దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి సకల మర్యాదలతో సన్మానించడంతో పాటు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి, మెయిన్ హాల్ లో జనవరి 20 న అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు, సిని నటులు,ఉపాధ్యాయులు,రైతులు, విద్యావేత్తలు, ఉద్యమ కళాకారులు, సాహితీవేత్తలు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవీ కళాకారులు, పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు, మిమిక్రీ కళాకారులు, పర్యావరణ వేత్తలు, దర్శకులు, నిర్మాతలు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గాయకులు, నాట్య, స్టేజి కళాకారులు, స్టంట్, కరాటే మాస్టర్లతో పాటు అన్ని కళలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరికి తాము సకల మర్యాదలతో సన్మానం చేసి జాతీయస్థాయి పురస్కారం ఇచ్చుటకు నిర్ణయించామని అన్నారు. అవార్డులకు నిర్దేశిత ఫారం, డాక్యుమెంట్స్ తో జనవరి 15 తారీకు వరకు 9347569095 గల ఫోన్ నెంబర్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

### మారుమూల గ్రామాలకు

## రోడ్డు సౌకర్యం కల్పించాలి

### - రోడ్డు లేక ఏళ్లుగా తప్పని తిప్పలు

**పెంబి, జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని మారుమూల గ్రామాలకు రోడ్డు ప్రభుత్వం కల్పించాలని సిపిఐ (ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి



మంచికంటి లక్ష్మణ్ డిమాండ్ చేసారు.మండలంలోని ఆదివాసీ గిరిజన గ్రామలైన దొందారి, రాంనగర్, వస్పెల్లి, గుమ్మేనా, ఎంగ్లాపూర్, పసుపుల, తులసిపేట, అంకెన, రాయదారి వంటి గ్రామాలకు రోడ్డు సౌకర్యం సక్రమంగా లేక వంతెనలు నిర్మించక పోవడంతో ఎన్నో ఏళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పెంబి మండలంలోని మారుమూల గ్రామాలపై దృష్టి పెట్టి కడెం, దొత్తి వాగులపై వంతెనలు నిర్మించి రోడ్డు సౌకర్యం కలిపించాలని డిమాండ్ చేసారు. ఇందులో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి రాజేష్, కొమురం వసంత్ రావు, కోరికంటి నర్సయ్య, తొడసం రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై బిఆర్ఎస్ నాయకుల నిరసన

**పెంబి, జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి పదిహేను వేలు ఆర్థికసాయం అందిస్తామని చెప్పి ఇప్పుడు ఎకరానికి



12 వేలు ఇస్తామని ప్రకటించడంతో పెంబి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేసారు. రైతులను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి,ఇటిక్యాల మాజీ సర్పంచ్ మహేందర్, పార్టీ సీనియర్ నాయకులు కునుసొత్ విలాస్, నాయకులు గాండ్ల శంకర్, మీర్జా సమీభేగ్,బడుగు మల్లేష్,చిన్నయ్య, ఇస్మాయిల్, సైఫ్ అలీ,నర్సారెడ్డి, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు లాటరీ ద్వారా బ్లాక్, ఫ్లోర్‌ల కేటాయింపు.మండల తహసీల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

డబుల్ బెడ్ రూం ఇండ్లకు ఎంపికైన 253 మంది లబ్దిదారుల సమక్షంలో, జిల్లా అధికారుల సమక్షంలో బుధవారం ఉదయం 11



గంటలకు పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో లాటరీ పద్దతి ద్వారా బ్లాక్, ఫ్లోర్ నంబర్లను లబ్దిదారులకు కేటాయించడం జరుగుతుందని మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకే ప్రకటించిన 253 లబ్ది దారుల నుండి లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ చేపట్టాలని మందమర్రి తహశీల్దార్ కు మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారి చేసిన నేపథ్యంలో మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి, డబుల్ బెడ్ రూం లకు సంబంధించిన ప్రత్యేక నోడల్ అధికారి సమక్షంలో ఫ్లాట్స్ అలాట్ మెంట్ ను లాటరీ పద్దతిన లబ్దిదారులకు అందజేస్తామని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కాసిపేట, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో వివిధ



లబ్ధిదారులకు మొత్తం 4 లక్షల 13 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కాసిపేట,జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి మొత్తం 60 మంది హాజరు కాగా వారిలో 20




మందిని ఆపరేషన్‌కు అర్హులుగా గుర్తించి వారిని లయన్స్ క్లబ్ రేకుర్తి ఐ హాస్పిటల్‌కు బస్సులో తరలించారు.వారికి సోమవారం రక్త పరీక్షలు నిర్వహించి మంగళవారం సర్జరీ చేసి హాస్పిటల్ నుండి ఈ నెల 8 వ తేదిన బస్సులో మండల కేంద్రానికి చేర్చడం జరుగుతుందని తెలిపారు. శిబిరానికి హాజరైన వారికి లయన్ ఉసికేమల్ల పోషమల్లు, పోచమ్మ జ్ఞాపకార్థం అన్న ప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ గౌతమి చాటర్ ప్రెసిడెంట్ లయన్ ఉసికేమల్ల రాజేంద్ర ప్రసాద్,లయన్ లేడీ మంజుల,డాక్టర్లు ఉసికేమల్ల సాయిరాం, సాంబమూర్తి, ప్రభాకర్ తదిరులు పాల్గొన్నారు.

## ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల కష్టాలు

**బోథ్, జనవరి 6,సూర్య మేజర్ న్యూస్**

కొత్త గా ఏర్పడిన సోనాల మండలంలోని ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు పెద్దగా ఉపయోగపడటం లేదని ఇక్కడి ప్రజలు, నాయకులు అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు.అంతే కాకుండా మూత్రశాలలు సరిగాలేవని మరమ్మతులు జరిపి మూత్రశాలలు నిర్మిస్తే ప్రయాణికులకు కొంత వరకు ఇబ్బందులు తొలగుతాయని, ముఖ్యంగా స్త్రీలు దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు తెలిపారు.బస్టాండ్ ప్రాంతాన్ని ఎవరు పట్టించుకోవడం లేదని, గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు కూడ దీని వైపు చూడటంలేదని అన్నారు. కనీసం రెండురోజులకు ఒక్కసారైనా శుభ్రం చేస్తే బాగుంటుందని ఇక్కడి ప్రజలు అధికారులను కోరుతున్నారు. ప్రయాణ ప్రాంగణం అపరిశుభ్రత వల్ల ప్రజలు ఇక్కడ నిలబడదానికి కూడ ఇష్టపడటం లేదు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**బెల్లంపల్లి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం రోజున జిల్లాలోని



బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో గల డంపింగ్ యార్డ్ ను బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార దీపక్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తలో ఉపయోగపడే వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. అనంతరం మండలంలోని కన్నాల గ్రామంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమృత్ 2.0 పథకం ద్వారా ప్రజలకు శుద్ధి చేయబడిన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 19వ వార్డులో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయలు, మాంసపు ఉత్పత్తుల మార్కెట్‌ను సందర్శించి మార్కెట్‌లోని ఫ్లాట్ఫామ్ లలో కూరగాయలు విక్రయిస్తున్న తీరును పరిశీలించారు. మార్కెట్ లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, విక్రయదారులకు త్రాగునీరు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి

### - పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

పిఆర్టియు తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆర్ఐ ఆజాజుద్దీన్ కు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నోటరీ లేకుండా ఎలాంటి షరతులు లేకుండా ప్రధానోపాధ్యాయిని స్టడీ సర్టిఫికెట్లు పరిగణలోనికి తీసుకొని కులం,ఆదాయం సర్టిఫికెట్ ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం పిఆర్టియు క్యాలెండర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ అనిల్,మండల జనరల్ సెక్రెటరీ మధుసూదన్,అధ్యక్షులు సంబరం శ్రీనివాస్,పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాసాడి శ్రీరాములు, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో అగాన కార్యక్రమం

**చింతలమానేపల్లి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం దిశక్రవాహనా దారులు హెల్మెట్ లేకుండా పోవడానికి అవగాహన కార్యక్రమం ను ఎస్ఐ నరేష్ నిర్వహించారు. యోగాన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




### సూర్య దినపత్రిక క్యాలెండర్ ను

## ఆవిష్కరించిన బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**బెల్లంపల్లి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

2025 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బెల్లంపల్లి ఏసీపి రవికుమార్. అనంతరం ఎసిపి మాట్లాడుతూ సూర్య




దినపత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు నిత్య సూర్య దినపత్రిక యాజమాన్యం అండగా ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య ప్రతినిధులు ముందడుగు వేయాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరేలా చూడాలని, ఎల్లప్పుడు వాస్తవాలను ప్రతిబింబించాలని వాస్తవాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురజాల ఎస్సై రమేష్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మేకల భీమయ్య, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు మూసివేయించాలి

**కాసిపేట,జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో విచ్చల విడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తెలంగాణ ఆల్ ఇండియా బిసి,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు



అటుకపురం రమేష్ ధ్వజమెత్తారు. ఈ విషయమై సోమవారం ఎంపిడిఓ కు వినతిపత్రం ఇచ్చారు. దేవాపూర్ గ్రామంలో 120 బెల్టు షాపులు ఉన్నాయని,వాటిలో 24 గంటలు మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నట్లు ఆరోపించారు. బెల్టు షాపులు వల్ల యువత మద్యానికి బానిస అవుతున్నారని, మందు బాబుల వల్ల మహిళలు ఇబ్బంది పడుతున్నట్లు ఆయన తెలిపారు. దేవాపూర్ లో బెల్టు షాపులు మూసివేయించి, బెల్టు షాపులు నడిపించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ను కోరినట్లు ఆయన తెలిపారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కాసిపేట, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ ( టిఎంటీయు) 2025 క్యాలెండర్ ను మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో సోమవారం మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి, టిఎంటియు రాష్ట్ర సెక్రటరీ సామల శ్రీవర్ధన్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం రాష్ట్ర సెక్రటరీ సామల శ్రీవర్ధన్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, హావర్లీ బేస్ట్ టీచర్లు , వోకేషనల్ టీచర్లు ,కంప్యూటర్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం టీఎంటియు సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు నాగమల్లయ్య, సత్యనారాయణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్,ఉపాధ్యాయులు గణేష్, శంకర్,మోహన్,చైతన్య, ప్రవంతి, సుష్మ,మాధురి,సంయుక్త, అనిత తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రాజెక్టులు రాష్ట్రస్థాయిలో మెరిసి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో జిల్లా ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో మెరిసి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుంచి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో జరుగుతున్న ప్రదర్శనలో పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరుతున్న బస్సును జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో 31 మంది విద్యార్థులు, గైడ్ టీచర్లు మొత్తం 50 మంది ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో జరుగున్న రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. గతంలో సైతం జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన అందించారని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు తమ వినూత్న ఆవిష్కరణలతో జిల్లా పేరును జాతీయ స్థాయిలో చాటాలని అన్నారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, 3 రోజులు అక్కడే ఉండవలసి ఉన్నందున తమ వెంట మాస్క్, సానిటైజర్ ఇతర అవసరమైన సామాగ్రిని తీసుకువెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎస్.మధుబాబు, ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు, గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిసైకిల్ పోలో పోటీలకు ఎంపికైన తిర్యాణి ఆశ్రమ పాఠశాల విద్యార్థి

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో




10 వ తరగతి చదివే కర్పెత నాగేశ్వర్ అనే విద్యార్థి గత సంవత్సరము సెప్టెంబర్ నెలలో కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి, జనవరి 11 నుండి జనవరి15, వరకు వెస్ట్ బెంగాల్ రాష్ట్రములోని రానాఘాట్ లో జరిగే జాతీయ స్థాయి సైకిల్ పోలో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శంకర్ మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జి.లక్ష్మణ్ తెలిపారు. ఇట్టి విద్యార్థిని డిడి రమాదేవి, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ మీనారెడ్డి, ఉద్దవ్, చిరంజీవి మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

# లింగాపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవం

## - ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కారుకూరి రాంచందర్.

**బెల్లంపల్లి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ ప్రత్యేక చొరవతో లింగాపూర్ గ్రామ అభివృద్ధి కొరకు కొత్తగా సాంక్షన్ అయిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కారుకూరి రామచందర్ సోమవారం రోజున కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్ని సత్యనారాయణ, జాడీ మహేష్, మహేశ్వర్ రెడ్డి, దేవ రమేష్, వంశీ, భీమరాజ్, లింగాపూర్ ముఖ్య కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ కేజీబీవీలో ఎకానమీ పోస్టు ఖాళీ

**బెజ్జూర్,జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎకానమీ పోస్టు ఖాళీగా ఉన్నట్లు సోమవారం ఎంఈఓ జి.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్టుకు పీజీ ఎకానమీ, బి.ఇ.డి పూర్తి చేసిన మహిళలు అర్హులని అన్నారు. ఇట్టి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

## - పట్టణ అభివృద్ధి కోసం సుమారు కోటి ముప్పై మూడు లక్షల నిధులు మంజూరు

**మంచిర్యాల టౌన్,జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ రావుల ఉప్పలయ్య అధ్యక్షతన సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంకు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు హాజరయ్యారు. ఈ సమావేశం లో పట్టణం లోని వివిధ వార్డ్లలో అభివృద్ధి పనులుకు గాను 133.39లక్షల నిధులు కు కౌన్సిల్ సభ్యుల ఆమోదం తెలిపారు. పట్టణం లో ప్రధాన కూడలి లోని జంక్షన్ లను వెడల్పు తాగించుట, పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న యూ టర్న్ ను మార్కెట్ రోడ్ దగ్గర కుమార్చుటా, పట్టణం లో మంజూరైన ఇంటిగ్రాటెడ్ మార్కెట్ తొలిగించుట,తదితర అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్,కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు కు పాలాభిషేకం.

**మంచిర్యాల టౌన్,జనవరి 6,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల ఐబి చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినా సందర్భంగా.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా సోమవారంమంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులుతుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం మిఠాయిలు పంచి,టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళానాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# తుది ఓటరు జాబితా ప్రచురణ

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ఎస్.ఎస్.ఆర్.-2025లో భాగంగా జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు చెందిన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి ముసాయిదా జాబితా ప్రచురణ, ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించి భారత ఎన్నికల సంఘం అనుమతి పొంది తుది ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. తుది జాబితా ప్రకారం 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 96 వేల 964 మంది పురుషులు, 99 వేల 49 మంది మహిళలు, 7 మంది ట్రాన్స్జెండర్లు, 8 మంది ఎన్.ఆర్.ఐ., 141 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 88 వేల 109 మంది పురుషులు, 90 వేల 286 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్ జెండర్లు, ఇద్దరు ఎన్.ఆర్.ఐ., 178 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో 1 లక్షా 39 వేల 306 మంది పురుషులు, 1 లక్షా 42 వేల 421 మంది మహిళలు, 26 మంది ట్రాన్స్ జెండర్లు, 26 మంది ఎన్.ఆర్.ఐ., 364 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 శాసనసభ నియోజకవర్గాలలో 3 లక్షల 24 వేల 379 మంది పురుషులు, 3 లక్షల 31 వేల 756 మంది మహిళలు, 46 మంది ట్రాన్స్ జెండర్లు, 39 మంది ఎన్.ఆర్.ఐ.లు, 683 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. తుది ఓటరు జాబితాను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, తహశిల్దార్, రాజస్వ మండల అధికారుల కార్యాలయాలు, సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


**నేరడిగొండ నవంబర్ 6: సూర్య మేజర్ న్యూస్.**

చుట్టు ఉన్న పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని హెచ్ఈఓ పవార్ రవీందర్ అన్నారు. సోమవారం రోజున మండలంలోని మాదాపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పవార్ రవీందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు అధిక ద్రవం తీసుకోవాలని,కొన్ని నొప్పి మందులతో సంక్రమణ నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరువుతుందని అందుచేత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి ఏఎన్ఎం లు గంగామణి శ్యామల అంగన్వాడీ ఆయా ఆశావర్కర్ పెందుర్ సావిత్రిబాయి. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు ఘనంగా స్వాగతం

**గుడిహత్నూర్, జనవరి 6,సూర్య మేజర్ న్యూస్**

గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామంలో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించారు. తన వెంట బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా అందరిని ఆప్యాయంగా పలకరించి ఇక్కడి సామజిక పరిస్థితి,ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అలీమ్ ఖాన్, ఆవుల రమేష్, మాజీ ఎంపీటీసీ జమిల్, సర్పంచ్ ద్రశు పటేల్, రాగాపూర్ సర్పంచ్ అత్రం బింరావు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 07 జనవరి 2024

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియూసి ఆద్వర్యంలో ధర్నా

**మందమర్రి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో సోమవారం ఏరియా జిఎం




కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ ఆలీ, బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ లు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో శ్రమదోపిడికి గురవుతూ 33 వేలకు పైచిలుకు కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2022లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె సందర్భంగా యాజమాన్యం అంగీకరించిన పలు డిమాండ్లను నేటికీ అమలు పరచడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. కోల్ ఇండియాలో అమలవుతున్న హై పవర్ కమిటీ వేతనాలను కాంట్రాక్టు కార్మికులకు వెంటనే అమలు చేయాలని, అప్పటివరకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం, అందించాలని, మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతి కార్మికునికి లీవులు, పండుగ సెలవులు ఇవ్వాలని, అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కె అలవెన్స్ ఇవ్వాలని, గైర్హాజరు పేరిట



కార్మికుల నుండి రికవరీ చేస్తున్న రుసుం విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఓసి లో పనిచేస్తున్న వాల్వో డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్ వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులందరికీ సీఎంపిఎఫ్ నెంబర్లు, చిట్టీలు ప్రతి సంవత్సరం అందజేసి సీఎం పిఎఫ్ లోన్స్ సౌకర్యం కల్పించాలని, మిగులు క్వార్టర్లు ఉన్న ఏరియాలో కాంట్రాక్టు కార్మికులకు క్వాటర్లను కేటాయించాలని, నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు గుర్తించి సీఎంపిఎఫ్ అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న పనిని బట్టి సెమి స్కిల్, హైస్కిల్ వేతనాలు చెల్లించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ అండ్ పిసి లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు వృత్తి పన్ను రద్దుచేసి ఉచితంగా యూనిఫాం అందజేయాలని కోరారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య, బోయపోతుల కొమురయ్య, రాజేష్ యాదవ్, ఫిట్ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు నజీరుద్దీన్, గౌస్, ప్రణయ్, శ్రీను, రామ్ రెడ్డి, సతీష్, శ్రీధర్, రమేష్, గట్టు స్వామి, రాజేందర్, రియాజ్ పాషా, దుర్గం స్వామి, ఆకుల తిరుపతి, బొమ్మ కంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

### - ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు.

**బెల్లంపల్లి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఎఐఎఫ్డిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల కరపత్రాలను ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,ఎంసిపిఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎఐఎఫ్డిఎస్) చదువు!పోరాడు!! సాధించు!!! అనే నినాదంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మిస్తున్నదని, రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరాటాల్లో భాగంగానే అన్ని జిల్లాలలో నిర్మాణం చేసుకునే దిశగా ఈనెల 22, 23 తేదీలలో కామ్రేడ్ బండారి చిరంజీవి హాల్,హంటర్ రోడ్, హనుమకొండలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని, 1984లో ఐక్య విద్యార్థి సమైక్య పేరుతో ఆవిర్భవించిన ఈ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మురళీధర్ రావు కమిషన్ బీసీ రిజర్వేషన్లపై మద్దతుగా పోరాడిందని,వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థులకు అనుకూలంగా ప్రభుత్వ విద్యా విధానాన్ని పరిరక్షించాలని పోరాడి విజయం సాధించిందని, నాటి యుఎస్ఎఫ్ నేడు దేశవ్యాప్తంగా వచ్చిన ప్రజాతంత్ర విద్యార్థి శక్తులను కలుపుకొని ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్(ఎఐఎఫ్డిఎస్)గా దేశవ్యాప్తంగా ఒక నికచ్చితమైన విప్లవకర విద్యార్థి సంఘంగా అవతరించిందని, విద్యార్థి ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుందని, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవసారి ప్రభుత్వం ఏర్పడిన కాలంలోనే విద్య కాషాయీకరణ చేయడమే ముఖ్య ఎజెండాగా పనిచేస్తుందని, అందుకు తగ్గట్టుగానే విద్యావ్యవస్థలో పలు మార్పులు,చేర్పులు చేస్తూ దేశ స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఎందరో విప్లవకారుల చరిత్రలను పాఠ్య పుస్తకాల నుండి తొలగించి ఎన్ ఈ పి-2020 ద్వారా బలవంతంగా మూఢనమ్మకాలను ప్రేరేపించే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్ని, విద్య కాషాయీకరణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుందని, కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను ఎఐఎఫ్డిఎస్ దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కావాలని,ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేసిందని,భవిష్యత్తులో కూడా విద్యార్థి లోకానికి అండగా మరెన్నో సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని, విద్యా రంగానికి పెద్దపీట వేస్తామని



చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2012-2013 సంవత్సరంలో ఉన్న విద్యాశాఖ బడ్జెట్ 15.45 శాతం బడ్జెట్ ని గడిచిన 10 ఏళ్లలో నేటి వరకు కేవలం నాలుగు శాతం మాత్రమే పెంచిందని, ప్రస్తుతం 19.56 శాతం బడ్జెట్ తో విద్యారంగం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరానికి 0.36 శాతం మాత్రమే నిధులు విడుదల చేస్తున్నారని, ఈ రకమైన బడ్జెట్ తో విద్యారంగానికి ఏ రకంగా మేలు జరుగుతుందనే విషయాన్ని పరిగణించాల్సిన అవసరం ఉందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని, 2014 -2015 విద్యా సంవత్సరానికి 10.89 శాతం ఉన్న బడ్జెట్ సంవత్సరాలు వారిగా తగ్గుకుంటూ 2023-24 సంవత్సరానికి 7.31 శాతం నిధులు కేటాయించడం జరిగిందని, విద్యాహక్కు చట్టప్రకారం కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వాలు ప్రతి ఏటా నిధులు తగ్గిస్తూ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని, బిజెపి పార్టీ 2014 ఎన్నికల వాగ్దానాల్లో విద్యార్థి లోకానికి మరియు నిరుద్యోగ యువతకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిలో ప్రధానంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాల లీకేజీలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని తద్వారా గడిచిన ఏడు సంవత్సరాలలో 15 రాష్ట్రాల వారిగా 70 సార్లు పరీక్ష పత్రాలు లీకేజీ అవ్వడంతో 1.7 కోట్ల విద్యార్థి లోకం పరీక్షలు రాయలేక నష్టపోయారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు 7800 కోట్ల రూపాయల బకాయిలు గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యల పరిష్కరణకై పెద్ద పీట వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి,నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టు పీజీ విద్యా విధానంతో పాటు,సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరియు ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పిస్తూ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మరియు ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలన సమరశీల పోరాటాలు నిర్మించాలనే సంకల్పంతో ఈ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ను ఈనెల 22,23 తేదీలలో హనుమకొండలో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని అన్నారు.

## చలో హైదరాబాద్' టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ,క్యాలెండర్ 2025 ఆవిష్కరణ.

**మంచిర్యాల టౌన్, జనవరి 6,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టీఎన్జీవో సభ్యులు హైదరాబాద్ లో జరిగిన టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ,క్యాలెండర్ 2025 ఆవిష్కరణలో పాలుగొని,టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు,కోశాధికారి ఎ.సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి,కేజియా రాణి సంయుక్త కార్యదర్శులు సునీత,రవి కిరణ్ ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోషిన్,కుమార్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**బెజ్జూర్,జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక దేవాలయ ప్రాంగణంలో సోమవారం మండల దీక్షలు పూర్తి చేసుకున్న వివిధ గ్రామాల అయ్యప్ప మాలదారులు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి ధారణ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అనంతరం స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు. గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున హాజరై అయ్యప్ప స్వాములను శబరిమలకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బిక్షపతి,సుధాకర్ గౌడ్,కన్నె,గంట,కత్తి,గదా స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం కొరకు భారీ విరాళం

**భైంసా టౌన్,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద నిర్మించతలపెట్టిన ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహ నిర్మాణం కొరకు
ఆరె మారాఠ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఒక లక్ష రూపాయల విరాళమును నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు డాక్టర్ ముష్కమ్ రామకృష్ణ గౌడ్, ఎంప్లాయిస్ గౌరవాధ్యక్షులు వసంతరావు,కార్యదర్శి భోస్లె గంగాధర్,సాదుల కృష్ణ దాస్,గోపాల్ సర్ద, కౌన్సిలర్లు చందులాల్,దిలీప్,కపిల్ షిందే,రఘువీర్ పటేల్,లంక గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**కుబీర్,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని నిగ్వా,పల్సి పాఠశాలల విద్యార్థులకు గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సిపిఆర్,వ్యక్తిగత పరిశుభ్రత,యోగాసనాలు,రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుబీర్ మండల విద్యాధికారి ఆర్.విజయకుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు గుండెపోటు మరణాలను తగ్గించే సిపిఆర్ శిక్షణ అందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి కళాశాల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్సి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,ఎస్ టి యు రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ నాంపల్లి నాగభూషణ్, ఉపాధ్యాయులు నరసింహచారి,శ్రీనివాస్,పోశెట్టి,సందీప్, గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,తదితర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో సత్తా చాటిన సింగరేణి కార్మికుడు

### - క్రీడాకారుడు సమ్మయ్యను సన్మానించిన జిఎం దేవేందర్

**మందమర్రి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాద్ గచ్చిబౌలిలో ఇటీవల జరిగిన 11 తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొని సింగరేణి సత్తా చాటి పలు పతకాలు సాధించిన సింగరేణి కార్మిక క్రీడాకారున్ని ఏరియా సింగరేణి జిఎం జి దేవేందర్ ఘనంగా సన్మానించారు. సోమవారం జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్ లో క్రీడాకారున్ని జిఎం ఘనంగా సన్మానించారు. ఏరియాలో ఎఎస్ఓ సర్వే చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్న పి సమ్మయ్య క్రీడల పట్ల ఆసక్తితో గచ్చిబౌలిలో జరిగిన అథ్లెటిక్ పోటీలలో పాల్గొని 5కే రన్ లో గోల్డ్, 1500 మీటర్స్ రన్ లో సిల్వర్, 800 మీటర్స్ రన్ లో బ్రాంజ్ మెడల్స్ ను సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారున్ని అభినందించి మున్ముందు మరిన్ని పతకాలు సాధించి సింగరేణి ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ప్రసాద్, నరేష్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.